తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
5 మే 2025
పేజీలు : 10
Follow :

# ప్రశాంతంగా నీట్



**మెదక్ జిల్లా బ్యూరో, మే 4 ( జనం సాక్షి ):** మెదక్ జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల పగడబ్బందిగా నిర్వహించినట్టు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం -487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. ఏ విధమైన పేపర్ లీకేజీ గానీ, మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా నీట్ పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్టు తెలిపారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ఫోటో క్యాప్చరింగ్ చేపట్టినట్టు చెప్పారు. ఈ విధంగా చేయడం వల్ల ఒకరి బదులు వేరొకరు పరీక్ష రాయడానికి వీలుండదన్నారు. వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో వుంచామని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో వుంచామని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించామన్నారు. మొత్తం 487 మంది అభ్యర్థులకు గాను 470 మంది హాజరినరని, ఎటువంటి అవాంఛనీయ సంగటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని తెలిపారు.



**నీట్ పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి టౌన్ మే 4 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లాలో జరిగిన నీట్ (యుజి) పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. జిల్లాలోని అన్నీ నీట్ (యుజి)-2025 పరీక్షా కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యాయవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉదయం నుండే ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందిని, అదే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి సెంటర్ వద్ద ఎస్ఐ ర్యాంక్ అధికారి, సిబ్బందితో కట్టుదిట్టమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.
మిగతా2లో



# సదాశివాపేటలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్

**టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సదాశివపేట మే4(జనం సాక్షి)**
రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా జై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట పట్టణంలోనీ 26,12,13, 1,14,3,15,16 వార్డులలో నిర్వచించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్యఅతిథిగా టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని పట్టణంలో ప్రధాన వీధులలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నా రు. నేడు పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధాని మోడీకి పేద ప్రజల కంటే, బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అణగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులకు, అలాగే మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

# మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు మే 4 (జనంసాక్షి)**
ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని.. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన.. పటాన్చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
మిగతా2లో

# కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన



**పటాన్చెరు మే4(జనంసాక్షి)**
తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలోగల మరనాత హీలింగ్ టెంపుల్ చర్చి సమీపంలో నూతన కల్వర్టు నిర్మాణానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, చర్చి నిర్వాహకులు భాస్కరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ధాన్యం తరలించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ - కొనుగోలు కేంద్రాల పరిశీలన**



**మెదక్ జిల్లా బ్యూరో, మే 4 (జనం సాక్షి):**
కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. హవెలీ ఘన్పూర్ మండలంలోని కుచాన్ పల్లి గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పరిశీలించారు, ముందుగా రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు రైతులతో మాట్లాడటంతో పాటు కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు, ఇతర సౌకర్యాలు, సేవలపై ఆరా తీశారు. ప్రధానంగా రైతులకు అందుతున్న మద్దతుపై అడిగి తెలుసుకున్నారు.
కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకు లకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశిం చారు. రైతులు తమ పంటలను సులభంగావిక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని తెలిపా రు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకో వాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నీట్

ఇన్స్పెక్టర్స్, డియస్పీ స్థాయి అధికా రులు నోడల్ అధికారి అదనపు.ఎస్పీ ఎ.సంజీ వ రావ్ ఆద్వర్యంతో పరీక్షా ముగిసి, పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు పెట్రోలి ంగ్ నిర్వహిస్తూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించడం జరిగిందని ఎస్పి తెలిపారు.

## సదాశివాపేటలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్

కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్లు పట్లూరి నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్,గుండు రవి, రైపాడ్ రమేష్, అరుణ్, వజీద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిరు, ఆత్మ కమిటీ డైరెక్టరులు రాములు, సాబీర్, నాయకులు తుల్జరం, సునందు, గౌస్, సాబేర్, బిట్ల ప్రేమ్, కళ్యాణ్ రాజ్,తుకారాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని.. వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు.. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని.. అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఆదర్శ్ రెడ్డి, నర్రా బిక్షపతి, సంఘం నూతన అధ్యక్షులు నాయికోటి బోజయ్య, ప్రధాన కార్యదర్శి, ఉప్పరి రమేష్ కుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కఠోరశ్రమతో దేన్నైనా సాధించవచ్చు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ - ఘనంగా భగీరథ మహర్షి జయంతి**




**మెదక్ జిల్లా బ్యూరో, మే 4 (జనం సాక్షి):**
దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, బీసీ సంఘం నాయకులు పోచ మ్మల నగేష్, జిల్లా కార్యదర్శి మార్కు నగేష్ సగర, రాష్ట్ర కార్యదర్శి మార్క్ దత్తా త్రి సగర, సంఘ నాయకులు సిద్ధి రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్, న్యాల్ కల్ - బీదర్ ఆర్టీసీ ప్రయాణికులకు మహర్దశ

**- దశాబ్దమనంతరం తిరిగి ప్రారంభమైన సేవలు**

**న్యాల్ కల్, మే 04, (జనం సాక్షి) :**
ప్రయాణికుల సౌకర్యార్థం బీదర్ పట్టణానికి ఆర్టీసీ సేవలు తిరిగి ప్రారంభం కావడంతో ప్రయాణికు లకు మహర్దశ లభించింది. దశాబ్దానికి (2012) పైగా బీదర్ పట్టణానికి ఆర్టీసీ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక ప్రయాణికులు వివిధ అవసరాల కోసం అనునిత్యం నానా అవస్థలు పడేవారు. ఎట్టకేలకు ఆర్టీసీ అధికారులు బీదర్ కు ప్రయాణికుల రాకపోకలు సాగించేందుకు ఆర్టీసీ సేవలను తిరిగి ప్రారంభించడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**దశాబ్దానికి పైగా నిలిచిన ఆర్టీసీ సేవలు**

నారాయణఖేడ్, న్యాల్ కల్ - బీదర్ ఆర్టీసీ సేవలు గత దశాబ్దానికి (2012) పైగా పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. న్యాల్ కల్ - బీదర్ రోడ్డు చిద్రమై అద్వానంగా మారడం, తరచుగా ఆర్టీసీ బస్సులు మొరాయించడం, బస్సులు, మోహన చోదకుల కొరత, తదితర కారణాలతో ఉన్నట్టుండి బీదర్ కు రాకపోకలు సాగించి 4 ఆర్టీసీ బస్సులను పూర్తిగా రద్దు చేశారు. దశాబ్దానికి పైగా కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా బీదర్ కు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో న్యాల్ కల్, రాయికోడ్, ఝరాసంఘం మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రయాణికు లు అనునిత్యం నానా అవస్థలు పడేవారు. వివిధ అవసరాల కోసం రైతులు, కూలీలు, రోగులు, తదితతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. రూ:20, 30, 40 బదులుగా ప్రత్యేకంగా రూ: 150 / 400 వందల మేర చెల్లించి ప్రైవేటు వాహనాల్లో రాకపోకలు సాగించేవారు.



**బీదర్‌కు బస్సు సౌకర్యం కోసం "జనం సాక్షి" పలుమార్లు కథనాలు**

న్యాల్ కల్, రాయికోడ్, ఝరాసంఘం మండలాల పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం న్యాల్ కల్, డపూర్ మీదుగా బీదర్ - నారాయణఖేడ్ కు బస్సు సౌకర్యం కల్పించాలని "జనం సాక్షి" పలుమార్లు కథనాలు ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. ప్రచురణ అనంతరం ఖేడ్ డిపో మేనేజర్ మల్లేషయ్య స్పందిస్తూ.. ఏడుపాయల జాతర అనంతరం బస్సును తిరిగి ప్రారంభిస్తామని వివరణ ఇచ్చారు. ఈ మేరకు స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు సైతం బీదర్ బస్సు సౌకర్యాన్ని తిరిగి ప్రారంభించాలని డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని సైతం అందజేశారు. గుంతల మయంగా మారి రాకపోకలకు అధ్వానంగా మారిన న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి మొరం వేసి మరమ్మతులు చేయించారు. రాకపోకలకు సౌకర్యకరంగా ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం డప్పూర్ గ్రామ వాసి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ తన స్వంత నిధులు రూ:15000 వెచ్చించి సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు.

**బీదర్‌కు ఆర్టీసీ సేవల సమయం...**

నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోకు చెందిన ఓ బస్సును గత మూడు రోజులుగా బీదర్ కు రాకపోకల సేవలు కొనసాగుతున్నాయి. నారాయణఖేడ్, న్యాల్ కల్, డప్పూర్ మీదుగా బీదర్ కు ఆర్టీసీ సేవలు కొనసాగుతున్నాయి. ఉదయం 7:30 గంటలకు నారాయణఖేడ్ నుండి ప్రారంభమై ఉద యం 8:30 గంటలకు న్యాల్ కల్ కు, అనంతరం ఉదయం 10:30 గంటలకు బీదర్ కు చేరుకోను ంది. ప్రతిరోజు మూడు ట్రిప్పుల పాటు కొనసాగ నుంది. ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియో గం చేసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు.

## దుర్గమ్మ కల్యాణ మహోత్సవానికి కొమ్మూరికి ఆహ్వానం




**చేర్యాల మే 04 (జనంసాక్షి) :**
చేర్యాల మండలం కొత్త దొమ్మాట గ్రామంలో ఈనెల 12వ తేదీ నుండి బొడ్రాయి ప్రతిష్ట, దుర్గమ్మ తల్లి పండుగ, పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఆదివారం చేర్యాలలోని కొమ్మూరి నివాసంలో జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని గ్రామస్తులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఘనంగా మల్లన్న స్వామి కల్యాణోత్సవం

**- ముఖ్యఅతిథిగా సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**

**వెల్దండ మే 04 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో గోసుల సాయిలు ఆధ్వర్యంలో మల్లన్న స్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలతో ఆదివారం నిర్వహించారు. యాదవులు ఆరాధ్య దైవంగా కొలిచే మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం వెల్దండ గ్రామానికి చెందిన గోసుల సాయిలు తన సొంత గృహంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. గోసుల కొండల్, రఘుమారెడ్డి, ఉడుత కొండల్, మట్ట భరత్ గౌడ్, సంపంగి అనిల్ పాల్గొన్నారు.



## కఠోర శ్రమతో దేన్నైనా సాధించవచ్చు



**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**- ఘనంగా భగీరథ మహర్షి జయంతి**

**మెదక్ జిల్లా బ్యూరో, మే 4 (జనం సాక్షి):**
దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోరమైన దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని కలెక్టర్ అన్నారు. బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, బీసీ సంఘం నాయకులు పోచమ్మల నగేష్, జిల్లా కార్యదర్శి మార్కు నగేష్ సగర, రాష్ట్ర కార్యదర్శి మార్క్ దత్తాత్రి సగర, సంఘ నాయకులు సిద్ధి రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా విశ్వం

**కొల్చారం, మే 4 (జనం సాక్షి):**
కొల్చారం మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా అక్కన్నపేట విశ్వం నియామకం అయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఇందుకు సహకరించిన బీసీ లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కన్నపేట విశ్వం మాట్లాడుతూ బీసీల సమస్యల పట్ల పోరాడుతానని అన్నారు.



# ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, మే 4 (జనం సాక్షి):** ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజల వైద్య సేవల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తారని ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచు కోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని,అన్నారు. ఈ పరిశీలనలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అపర భగీరథుడు జయంతి

**శ్రీరంగాపూర్ మే 4 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉప్పర కులస్థుల ఆరాధ్యదైవమైన భగీరథుడి జయంతి ని సగర సంగం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉప్పర కులస్థుల నాయకులు భగీరథుడి విగ్రహానికి పూల మాల వేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షులు గుంటి కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్ మాట్లాడుతూ భువి నుంచి దివికి గంగను తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన కృషి ప్రశంస నీయమన్నారు. లక్ష్య సాధనలో ఆయన తీరు అందరికీ ఆదర్శనీయమనీ భగీరథుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం అధ్యక్షులు గుంటి కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, కోశాధికారి గుంటి రవి సాగర్, గుంటి శ్రీనివాసులు, నీరడి నరసింహ, చీర్ల శ్రీనివాసులు, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు ఆర్.వెంకటస్వామి, సునాయల శ్రీనివాసులు, కాళ్ళ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బీసిఎఫ్ అధ్యక్షులుగా బోలోమోని ఆంజనేయులు



**శ్రీరంగాపూర్ మే 4(జనం సాక్షి)**

వెనుకబడిన కులాల సమాఖ్య బిసిఎఫ్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా వనపర్తి టౌన్ చెందిన సురేందర్, శ్రీ రంగాపురం మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన బోలామోని ఆంజనేయులుకు రాష్ట్ర అధ్యక్షులు నాగనామోని చెన్న రాములు నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే వనపర్తి మండలం ఎస్సి కులాల సమాఖ్య ఎస్సీఎఫ్ అధ్యక్షులుగా చిమనగుంట పల్లి దండు లక్ష్మయ్యను పెద్దమందడి మండల అధ్యక్షులుగా పామిరెడ్డి పల్లికి చెందిన పానుగంటి వెంకటయ్య కు ఎస్‌సిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్ నియామక పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బోలామోని ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలేగారి వెట్టి చాకిరి, బానిసత్వ నిర్మూలన ఉద్యమ స్ఫూర్తి, బాబా సాహెబ్ అంబేద్కర్గారి బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీల రాజ్యాధికార పోరాటమే మార్గం గా ఎంచుకుని దాదా సాహెబ్ కాన్షి రామ్ పని విధానం తో రాష్ట్రం లో సామాజిక బహుజన రాజ్యాన్ని సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీ సి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తిరుపతయ్య యాదవ్, బీ సి ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కురుమయ్య ముదిరాజ్, బీసిఎఫ్, ఎస్సి ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించాలి




**- మంత్రి దామోదర్‌కు టియుడబ్ల్యూజే వినతి**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 4 (జనం సాక్షి)**

జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేశారు.

ఆదివారం టీయూడ బ్ల్యూజే యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ పిలుపుమేరకు సంగారెడ్డిలో జిల్లా సంఘం అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఆరోగ్య పథకం కొద్ది సంవత్సరాలుగా అమలు కావడంలేదని ,అందువల్ల అనేకమంది జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర నష్టం జరిగిందని యూనియన్ నాయకులు మంత్రి దామోదర్‌కు వివరించారు. జర్నలిస్టుల్లో చాలా మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారని తెలిపారు. వైద్యం భారంగా మారిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్య పథకం అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో తమ యూనియన్ రాష్ట్ర నాయకత్వం ఈ విషయంపై విన్నవించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేవలం నిమ్స్ ఆస్పత్రి లో మాత్రమే ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం వల్ల, సకాలంలో సరైన వైద్యం లభించడం లేదని పేర్కొన్నారు. దీనికి మంత్రి సానుకూల ంగా స్పందించారు, పది పదిహేను రోజుల్లో హైదరాబాదులో ఒక సమావేశాన్ని నిర్వహిస్తామని, దానికి జర్నలిస్టు యూనియన్ నాయకులతో పాటు ఉద్యోగ సంఘాల నాయకులను కూడా పిలిచి చర్చిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని మంత్రి రాజ నర్సింహ తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదని అన్నారు. సీనియర్ జర్నలిస్టు పానుగంటి కృష్ణ, ఎన్ టీవీ శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దిక్, రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, దయాళ్, మేఘా రాజ్ నాయక్, ఫోటో జర్నలిస్టులు ఆరిఫ్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**వీపనగండ్ల, మే 5 (జనం సాక్షి )**

వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 -1989 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. అదేవిధంగా బోధించిన ఉపాధ్యాయులను శాలువా, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు బోధించిన బోధనను గుర్తు చేసుకుంటూ మీరు నేర్పిన క్రమశిక్షణ బోధనల వల్ల మేము ఉన్నత స్థాయిలో ఉన్నామని గురువులను ఉద్దేశించి అన్నారు. నాటి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులైన కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, నారాయణ, శేఖర్ రెడ్డి, ఖాజా మొయినుద్దీన్ ఉపాధ్యాయులను సన్మానించారు.

## మూక్తాల శేఖర్ పట్టిన రోజు సందర్భంగా ఆర్థికసాయం

**వెల్దండ మే 04 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జల్లెల యాదయ్య, తల్లి జల్లెల నారమ్మ కు వాళ్ళ పిల్లల చదువు కోసం కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శ్రీమొక్తాల శేఖర్ గారి పుట్టినరోజు సందర్భంగా 20.000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే భవిష్యత్తులో వాళ్ల కుటుంబానికి అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల మాజీ ఎంపిటిసి మట్ట బాలకృష్ణ గౌడ్ గారు, మాజీ వార్డ్ మెంబర్ నారయ్య, మాజీ వార్డ్ నెంబర్ కోమ్మగోని, వెంకటయ్య,గోరేటి దశరథం,గుంటి రామకృష్ణ, గోరేటి రాములు జల్లెల్ల, అశోక్ యాదవ్,దుబ్బ చంద్రయ్య బాకారం భరత్, దుబ్బ వెంకటయ్య, గోరేటి లక్ష్మయ్య, గోరేటి బుజ్జయ్య, గోరేటి కృష్ణయ్య, ఎండి జహంగీర్, ఊర రాములు, గోరేటి శ్రీశైలం, గోరేటి సైదులు ,బుత్కూర్ కిరణ్, మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బిఆర్ఎస్

**వెల్దండ మే 04 (జనంసాక్షి) :**

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేలు నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పురుగుల లాలయ్య వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి ఈదురుగాలులు,వడగల్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు. శనివారం మండలంలోని కల్వకుర్తి నియోజకవర్గం వివిధ మండలాలలో అదేవిధంగా వివిధ గ్రామాలలో ఏక్వాయిపల్లి, మర్రిపల్లి,ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న



పంటపొలాలను నష్టపోయారు వెంటనే రైతులను ఆదుకోవాలి , గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదని అన్నారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



**కొల్చారం, మే 4 (జనం సాక్షి):**
కొల్చారం మండల సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పైతర గ్రామానికి చెందిన యాబన్న గారి మల్లారెడ్డి గుండె నొప్పితో హైదరాబాదులోని సిటిజన్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఇటీవలనే డిశ్చార్జ్ అయి సంగారెడ్డి లోని ఆయన స్వగృహంలో ఉండగా, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. మనోధైర్యం చెప్పి, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మాజీ జెడ్పిటిసి యాబన్న గారి కరుణ మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, చిన్నగంపూర్ సొసైటీ చైర్మన్ మంద నాగయ్య తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమావేశం




**మెదక్, మే 4 (జనం సాక్షి):** మెదక్ పట్టణంలో గల వివేకానంద పబ్లిక్ స్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సుమారు 150 మంది పూర్వ విద్యార్థుల సమావేశం లియోని రిసార్ట్స్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించినారు. ఈ సమావేశంలో వారికి విద్యాబుద్ధులు నేర్పించిన కేరళ రాష్ట్రం చెందిన వారి టీచర్లను సమావేశానికి పిలిచి వారిని ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారి టీచర్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేసినారు, విద్యార్థులు తమ పాఠశాల మధుర స్మృతులు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సతీష్ రావు, రాజలింగం, వెంకటరమణ, అరవింద లావణ్య, శివరామకృష్ణ, అరవింద్, శశిధర్ గౌడ్, శ్యాం ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ టాపర్స్‌కు ఘన సన్మానం



**వెల్దుర్తి మే 4 జనం సాక్షి,**
వెల్దుర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల టాపర్గా నిలిచిన గుంటూర భావన అలాగే రెండో ర్యాంకు సాధించిన హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్ మూడవ ర్యాంకు సాధించిన జగ్గా చరణ్ గోళ్ళకు పూలమాలలతో శాలువాలతో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గౌడ సంఘం నాయకులతో పటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంతో వృద్ధురాలు మృతి

**న్యాల్ కల్, మే 04, (జనం సాక్షి) :**



స్నానం చేసి శౌచాలయం (బాత్ రూమ్) లోంచి బయటకు వస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురై ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. కుటుంబీకులు, హద్దునూరు ఎస్సై చెల్లా రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన వడగామ సిద్ధమ్మ (56) ఆదివారం ఉదయం స్నానం, కాళ కృత్యాలు చేసేందుకు శౌచాలయంలోకి వెళ్ళింది. స్నానం అనంతరం బయటకు వస్తుండగా ఓ ఇనుప రాడ్డును పట్టుకోవడంతో విద్యుత్ ప్రమాదం చోటు చేసుకుంది. అపస్మారక స్థితిలో ఉన్న సిద్ధమ్మ (56)ను గుర్తించిన సమీప స్థానికులు వెను వెంటనే బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతి చెందిన సిద్ధమ్మకు ఓ కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి సోదరి కుమారుడు సంజీవ్ కుమార్ (31) ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై చెల్లా రాజశేఖర్ కేసు నమోదు చేసి. శివ పంచనామా, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

# వైభవంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

### మహోత్సవంపాల్గొన్న మెదక్ మాజీ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు



**మెదక్, మే 4 (జనం సాక్షి):**
జిల్లాలోని హవెలిఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యం లో నూతనంగా నిర్మించిన దేవాయలంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి చల్లని చూపు గ్రామ ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గౌడ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు యామి రెడ్డి, సుభాష్ రెడ్డి,కిష్టా గౌడ్,సాప శ్రీనివాస్. కాయితీ దాసు, అరిగే పోచయ్య, సాప సత్తయ్య, కల్వకుంట్ల పోచయ్య, సాప సాయిలు,కాయితి శ్రీను శ్రీనివాస్, గోండ్ల సత్తయ్య, నర్ర బాలయ్య, గొండ్ల నాగరాజు, నర నరేష్ రౌతు ప్రతాప్ఏసు రెడ్డి, లింగ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాప అంజయ్య గ్రామ గౌడ సంఘం నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాజ్ పాటిల్ పుట్టినరోజు



**సదాశివపేట మే 4(జనం సాక్షి)**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జహీరాబాద్ లో పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వెళ్తుండగా సదాశివపేటలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివరాజ్ పాటిల్‌కి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్,మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న , పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, ఇంద్రమోహన్ గౌడ్,ఆకుల శివ, బిఆర్ఎస్ నాయకులు వాదోని రాజు, నాగుల విజయ్, కొత్తగొల్ల సోమశేఖర్,డప్పు నర్సింలు, అవినాష్, మోబిన్, ఖాజా, సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొనారు.

## పిఆర్‌టియు మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణకు సన్మానం



**మెదక్, మే 4 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ అడిషనల్ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైన పిఆర్‌టియు మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణను ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని పిఆర్‌టి యు కార్యాలయంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి,చిన్న శంకరంపేట, పిఆర్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిబాబు, నరేష్,మెదక్ మండల మెదక్ పట్టణ, పాపన్నపేట్ వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శిరేగే చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్ కుమార్, వీరేశం, సుభాష్ రెడ్డి, ఏగొండ, పంతులు రాజు, సురేష్, నందవరం రఘుబాబు, నరేందర్ రెడ్డి యాదవ రెడ్డి,మార్గం సిద్ధిరాములు రాములు సంగమేశ్వర్, నాయకం శ్రీనివాస్ శ్రీకాంత్ తదితరులు ఘనంగా సన్మానించారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో మెదక్ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ అడిషనల్ సెక్రటరీ జనరల్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సుంకరి కృష్ణ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ డి ఎ, పిఆర్సి ఏరియర్స్ , జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగ వారికి సంబంధించిన సమస్యలపై కూడా నిరంతరం పోరాడుతా మని, సమస్య సాధన గురించి రాష్ట్ర జేఏసీ ఎలాంటి ఉద్యమ కార్యచరణ ప్రకటించిన వాటిని మెదక్ జిల్లాలో ఉధృతంగా తీసుకుని పోతామన్నారు. సహకరించిన మెదక్ జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కల్వకుర్తి మల్లెలమ్మ దేవాలయానికి భారీ విరాళం

**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి**

**కల్వకుర్తి మే 0 4(జనం సాక్షి)**
కల్వకుర్తి పట్టణం మల్లెలమ్మ దేవాలయం వార్షికోత్సవానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో రూ.2, 00,000 రెండు లక్షలతో మల్లెలమ్మ దేవాల యానికి పెయింటింగ్ పనులు పూర్తి పూర్తి సహా య సహకారాలు అందించారు. సుంకిరెడ్డి కృష్ణారెడ్డి వారి సతీమణి సుభాషిణి రెడ్డి ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం, అందరిపై అమ్మవారి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి అడిగిన వెంటనే రూ.2 లక్షలతో పెయింటింగ్ పనులు పూర్తి చేసి,దేవాయల అభివృద్ధికి సహరించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, యువజన నాయకులు చంద్రకాంత్ రెడ్డి,శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్,శివకుమార్, పరమేశ్వర్, బాలనరసింహ,రాజలింగంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సాంకేతిక అంశాలపై రైతులకు అవగాహన

**వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి**

**నర్సాపూర్ మే4(జనం సాక్షి)**



వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి అన్నారు, ఆదివారం ఆమె మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందించాలనె ఉద్దేశంతో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులు భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ఈ నెల 5వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వానా కాల ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోనె రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు రకాలపై శిక్షణతో పాటుగా ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించడం మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడడం వల్ల కలిగే నష్టాలు గురించి విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగునీటి వినియోగంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పంటల మార్పిడి, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గురించి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈనెల 5వ తేదీన నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని ఆమె కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో మే 04 జనంసాక్షి :** వనపర్తి పట్టణం ఆర్‌జి గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన అమర్ నాథ్ గౌడ్ కూతురు చందన వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వధూవరుల దాంపత్య జీవితం నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్తాల శేఖర్ జన్మదిన వేడుకలు



**వెల్దండ మే 04 (జనంసాక్షి)**

ప్రజలు మెచ్చిన నాయకుడు యువతకు మార్గదర్శి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ ముక్తాల శేఖర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ నరసింహ బోకే పూలమాల శాలువాతో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముక్తాల శేఖర్‌ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి శ్రీను,దేవేందర్,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సగరులకు ఆదర్శం భగీరథుడు

**- సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీను**

**నాగర్ కర్నూల్ మే 4(జనంసాక్షి):**

సగరులకు ఆదర్శం భగీరథుడు అని సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీను అన్నారు. ఆదివారం నాడు భగీరథ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ర్యాలీతోపాటు జయంతి ఉత్సవాలు సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం భగీరథ జయంతిని పురస్కరించుకొని బైక్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలితోపాటు హౌసింగ్ బోర్డ్ తదితర ప్రాంతాలలో భగీరథ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన భగీరథ జయంతి కార్యక్రమంలో సగర సంఘం బాధ్యులు ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సగర సంగం జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శీను ఆధ్వర్యంలో భగీరథ జయంతి జరుపుకున్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ సగర సంగం కార్యాలయం నుంచి హౌసింగ్ బోర్డ్ వరకు హౌసింగ్ బోర్డు నుండి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా భగీరథ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అల్లం రాములు, రాష్ట్ర మహిళా సంఘం జనరల్ సెక్రెటరీ అతి నారపు విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సాగర్, కొమ్ముల బాలయ్య మేస్త్రి,సూరంపల్లి సుధాకర్, కొమ్ముల శీను, తిరుపతయ్య మేస్త్రి, బాబు మేస్త్రి, శైలు సాగర్, చిలుక పర్వతయ్య, అతినారపు వెంకటేష్ సాగర్, స్వామి సాగర్, యుగంధర్, పాండు లతోపాటు వివిధ గ్రామాల అధ్యక్షులు మండల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు తదితర సగర బంధువులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షుడు కేజీ మూర్తి సతీమణి మృతి

**- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో మే 04 జనంసాక్షి**

వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు కేజీ మూర్తి సతీమణి భారతి మృతి చెందిందన్న విషయాన్ని తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన భారతి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కొండాపూర్ మే 4 (జనం సాక్షి)**

పూర్వ విద్యార్థులు ఒకే పాఠశాలలో చదువుకొని నేడు వివిధ ప్రాంతాల్లో స్థిరపడి ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో పనిచేసుకుంటున్న వారంతా 21 ఏళ్ల తర్వాత తమ పాఠశాలలో కలుసుకొని ఒకరినొకరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆదివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాలలో తమకు చదువు ఆటలు సంస్కారాలు నేర్పిన గురువులు భాస్కర్, రమేష్, బసవరాజ్, ఇనాయత్ హలి, మల్లికార్జున్, విజయ్ సింగ్, సుబ్బారావు, భాగ్యలక్ష్మి, గురువులకు మర్యాదపూర్వకంగా గౌరవంతో మేమంట్టో, పూలమాల శాలువలతో గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పూర్తిస్థాయిలో పాల్గొని ఆత్మీయ సమ్మేళన విజయవంతం చేశారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి



**- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి)**

ప్రజాసంఘాలు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలు వివిధ రాజకీయ పార్టీలు కుల సంఘాల ఉమ్మడి పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్ ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవన్ యందు రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ దేశంలోని దండకారణ్యంలో ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసులపై జరుగుతున్న మరణ హోమాన్ని దాడిని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఉమ్మడి పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ఎండి సుభాన్ తో పాటు వక్తలు తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.గోపాల్, అఖిలపక్షం నాయకులు వకీలు మధుసూదన్ బాబు, రైతు సంఘం గోపాల్ రావు,రాష్ట్ర కో కన్వీనర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో- కన్వీనర్ శంకర ప్రభాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బహుజన రాజ్యసమితి వాల్మీకి, చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్, పి వై ఎల్ బీరెల్లి దానయ్య, బిఆర్ఎస్ నాయకులు కురువ పుల్లయ్య, గంజిపేట రాజు,పౌరహక్కుల సంఘం ఆంజనేయులు, రైతాంగ సమితి రామరాజు, సిఎల్సి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితం ప్రజాసేవకు అంకితమవ్వాలి




**- శాసనసభ్యులు మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో మే 04 జనంసాక్షి**

పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరి శేషజీవితం ఏదో రకంగా ప్రజాసేవకు అంకితం ఇవ్వాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఎంపీపీ ఎస్ ఎన్టీఆర్ నగర్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించే గులాబ్ రాణి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు గులాబ్ రాణితో పాటు భర్త మాజీ ఎంపీటీసీ దామోదర్ దంపతులిద్దరికీ శాలువా, పూలమాలలతో సన్మానించారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ నుంచి అందించే బెనిఫిట్స్ అందించడంలో ఏదైనా జాప్యం జరుగుతే దానిని తన దృష్టికి తీసుకురావాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రస్తుతం పదవి విరమణ పొందిన గులాబ్ రాణి దంపతులు ప్రజా సేవ చేయడానికి ముందుకు వస్తే తాను ఎల్లవేళలా సహకరిస్తానని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి వినతి**
**- స్థానిక శాసనసభ్యులు కూచుకుల్లా రాజేష్ రెడ్డి- సీఎం దృష్టికి తీసుకెళ్తా**



**నాగర్ కర్నూల్ మే 4(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా 1654 మంది అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నారని తక్షణమే వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాన్ని విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అతిథి అధ్యపక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి విన్నవించారు. అనంతరం నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధ్యాపకుల సమస్యల్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సానుకూలంగా స్పందించి వారు మాట్లాడుతూ, మీ సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, మీకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. అనంతరం అతిథి ఆధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిథి ఆధ్యాపకులను యధావిధిగా కొనసాగింపు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ, ఐదో మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందికొండ గీత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డికె అరుణను కలిసిన పురుషోత్తం రెడ్డి



**వనపర్తి బ్యూరో మే 04 జనంసాక్షి**
మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు, బిజెపి కేంద్ర ఉపాధ్యక్షురాలు డికె అరుణను వారి స్వగృహం మహబూబ్నగర్ యందు, బిజెపి నేత, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

## ప్రారంభమైన శ్రీశేషదాసుల ఆరాధన ఉత్సవాలు

**మల్దకల్ మే 4(జనంసాక్షి)**
మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శ్రీశేష దాసుల 140వ ఆరాధనోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ శేషదాశ వంశీయులు దీరేంద్ర దాసు,రాఘవేంద్రదాసు, శశాంక,విష్ణు ఆధ్వర్యంలో సేవా ట్రస్ట్ వారు పూర్వారాధన సందర్భంగా ధన్వంతరి హెూమం నిర్వహించారు. అలాగే శ్రీశేష దాసులకు గ్రామానికి చెందిన దామ పార్వతమ్మ,శంకరయ్య దంపతులు నూతన రథాన్ని తయారు చేయించగా రథాంగ హెూమం నిర్వహించి దాతలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ దాససాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి ఆనంద తీర్థ చారి, దేవాలయం చైర్మన్ పట్వారి అరవిందరావు,భీమసేన చారి, మధుసూదనాచారి, ప్రసన్న, రమేష్, వెంకటేశ్వరరావు, మోహన్ రావు రామాచారి,బాబురావు పాల్గొన్నారు.



## ఆపదలో ఆపద్బాంధువుడిగా నిలిచేది పరమాత్ముడే

**ముగిసిన భాగవత సప్తాహ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 4(జనంసాక్షి)**
భాగవత సప్తాహ ముగింపు ఉత్సవాల్లో విద్వాన్ తుప్పసక్కిరి ప్రహ్లాదాచారి కోటకొండ నరసబాలంలో ఘనంగా ముగిసిన స్వర్ణోత్సవాలు భాగవత సప్తాహలో ప్రవచనం చేస్తున్న తుప్పనొక్కిరి ప్రహ్లాదాచారి వ్పే సప్తాహ మంగళంలో సీతారామారావు దంపతులు భృహతీ సహస్రయాగంలో స్వాములు 94 వస్తాహ మంగళ కార్యక్రమంలో భక్తులు ఆపదలలో అపద్భాందువుడిగా నిలిచేది పరమాత్ముడేనని హైదరాబాద్కు చెందిన ప్రముఖ విద్వాన్ తుప్పసక్కిరి ప్రహ్లాదాచారి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని టకొండ నరసాచలంలోని శ్రీభూ వెంకటేశ్వర స్వామి స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా భాగవత సప్తాహ మంగళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా శ్రీకృష్ణుడి జన్న వృత్తాను. అని బాల్య లీలలను వివరించారు. ప్రతి ఒక్కరూ భగవంతుడిపై అచంచల విశ్వాసాన్ని, ఆనన్య భక్తిని కలిగి ఉండాలని విద్వాంసులు ఉద్బోదించారు. ఆలయంలో బృహతీ సహస్రయాగం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం హంపీ క్షేత్రానికి చెందిన శ్రీశ్రీశ్రీ గోవింద తీర్థ మహాస్వాముల వారు భక్తులకు అవభృత ప్రోక్షణం చేసి ఆశీస్సులను అందజేశారు. పేట శక్తిపీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ స్వామి శాంతానంటే రోహిత్ మాట్లాడుతూ జిల్లాలో రఘుప్రేమ తీర్థులు విశేషంగా సంచరించి రాఘవేంద్రస్వామి ఆలయం, శ్రీకృష్ణుడి ఆలయాలను ప్రతిష్టింప జేశారన్నారు. ఇట్టిగి ఆనంతాచార్యులు మాజీ సర్పంచ్ కిషన్గాను నేత్య శ్రీమాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆధ్యాత్మిక దివ్యక్షేత్రాన్ని నరసాచలంలో ఏర్పాటు చేశారన్నారు. విశేష ఆధ్యాత్మిక దివ్య క్షేత్రంగా విరాజిల్లుతూ నేడు స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహించేందుకు విశేషంగా కృషిచేసిన నా వారి సీతారామారావు, నరసాచల సేవాసమితి చేసిన కృషి అభినందనీ యమన్నారు. దార్మిక కార్యక్రమాలు ఇలాగే మునుముందు కొనసాగాలన్నారు. ఈకార్య క్రమంలో నరసాచల సేవాసమితి సభ్యులు సీతారామారావు, జనార్దనావు ప్రభంజన్రావు, జయతీర్థా చారి, శ్రీపాద్ కులకర్ణి, శ్రీనివాస్, భరత్, హన్మేష్, ప్రకాశ్, శేషు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి**



**వనపర్తి బ్యూరో మే 04 జనంసాక్షి**
వేసవిలో భానుడి ప్రతాపం రోజు రోజుకి తీవ్రరూపం దాల్చి ప్రజలను అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లే వాళ్లే కాకుండ ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు సైతం వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఉదయం నుండి 12 గంటల లోపే బయటి పనులు పూర్తి చేసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసివస్తే నెత్తికి టోపి లేదా గొడుగు వెంట తీసుకువెళ్లాలి. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం ముఖ్యం.వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుంది.వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు తీసుకోవడం, తేలికైన దుస్తులు ధరించడం చాలా ముఖ్యం.వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. పిల్లలు వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు. వీలైనంతవరకు ఇంట్లోనే ఉండటం మంచిదని సూచించారు.

**నేటి నుంచి రెవెన్యూ సదస్సులు**
గోపాలపేట మండలంలో మే, 5 నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ( 9) గ్రామాల్లో రెండు రెవెన్యూ బృందాలు షెడ్యూల్ వారిగా గ్రామాలను సందర్శించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు భూ సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్కడిక్కడే పరిష్కారం అయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించి మిగిలిన సమస్యలను మే 13 నుండి 20 లోపు పరిష్కరిస్తారని తెలియజే శారు. గ్రామ ప్రజలకు భూ సమస్యలకు సంబంధించిన నమూనా దరఖాస్తులు ముందుగానే పంపిణీ చేస్తారని, దరఖాస్తులు సరిగ్గా పూరించి రెవెన్యూ సదస్సుకు వచ్చే అధికారులకు అందజేయాలని తెలియజేశారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**మల్దకల్ మే 4(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని 2004-05 విద్యా సంవత్సరంలో మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. మల్దకల్ జడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. వారికి విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి వారికి ఘనంగా సన్మానం చేశారు. స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్శించుకుని అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు కోదండరామి రెడ్డి, మేరమ్మ, వెంకటేశ్వరరావు, రాజేశ్వరి, వనజ,సరోజ,భాస్కర్ పాపన్న తదితరులు ఉన్నారు.

## మర్రిపల్లిలో విగ్రహ ప్రతిష్ఠోత్సవం





**చారకొండ, మే 4 (జనంసాక్షి)**
మండలంలోని మర్రిపల్లిలో ఆంజనేయస్వామి నూతన ఆలయ పునః ప్రారంభంలో భాగంగా ఆదివారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠోత్సవ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో గత మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు ఆలయ నిర్వాకులు ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ఆలయానికి విరాళాలు అందజేసిన గ్రామ ఆడపడుచులకు ప్రత్యేకంగా శాలతో సన్మానించారు. అనంతరం గుట్ట వెంకట్ రెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఉత్సవాల భాగంగా సోమవారం పోచమ్మ తల్లి బోనాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు కోరారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం

**- ముఖ్యఅతిథిగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ నాయకులు పిపి జై వినోదాచారి**





**మల్దకల్ మే 4(జనంసాక్షి)**
నడిగడ్డ ప్రాంతంలో పేరుగాంచిన మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆదివారము కాలజ్ఞానకర్త పురోగామి సంఘసంస్కర్ శ్రీ గోవింద మాంబ వీర బ్రహ్మేంద్రస్వామి స్వాముల వారి బ్రహ్మోత్సవాలు భాగంగా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విశ్వబ్రాహ్మణ రాష్ట్ర నాయకుడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీనియర్ న్యాయవాది జె వినోదాచారి హాజరయ్యారు. దాదాపు మూడు గంటలపాటు కల్యాణోత్స వాన్ని తిలకించడానికి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. అనంతరం సాయంత్రం వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. పురోహితులు కుమారస్వామి,శివకుమార్ కల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపించారు. మహేష్ దంపతులు కూర్చుని జరిపించా రు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ చారి,బ్రహ్మయ్య చారి,భీష్మాచారి, బ్రహ్మయ్య,రంగప్ప, కాలప్పచారి,శ్రీనివాసులు చారి పూజారులు తదితరులు పాల్గొన్నారు. బిజ్వారం గ్రామం చెందిన జగదీశ్వర్ రెడ్డి హిందూ దేవాలయాలపై ప్రవచనాలు చేశారు.

## వేసవి కాలం .. ప్రత్యేక ఏర్పాట్లు

**- ఏడుపాయల ఈవో చంద్రశేఖర్**



**పాపన్నపేట,ఏప్రిల్ 04(జనంసాక్షి):** వేసవి కాలం దృష్టా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా ఏడుపాయల వనదుర్గా దేవస్థానం నందు తగు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో చంద్ర శేఖర్ తెలిపారు. రాజగోపురం నుండి ఆలయం వరకు చలువ పందిళ్ళు,మ్యాట్,తాగు నీటి సరఫరాకై ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు చెత్త డబ్బాలో వేయాలన్నారు.మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయానికి ఆదివారం సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఒడి బియ్యం,తలనీలాలు పలు మొక్కులు చెల్లించారు.చల్లంగా చూడమ్మా..వనదుర్గమ్మ తల్లి అని భక్తులు వేడుకున్నారు.

## పుస్తె మట్టేల పంపిణీ



**బెజ్జంకి,మే04,(జనంసాక్షి):**
రీంనగర్ డైరీ బెజ్జంకి లోని పాల డైరీ సభ్యుడు కల్లూరి రాజవ్వ కనకయ్య పుత్రిక రేణుక వివాహానికి బెజ్జంకి డైరీ అధ్యక్షులు ఎలిగే సతీష్ ఆధ్వర్యంలో ఆడబిడ్డకు సాయంగా పుస్తే మట్టెలు అందిచారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ రూట్ సూపర్వైజర్ ధనుర్బాన్,డైరెక్టర్లు అమరగొండ బాలేందర్,సంఘ రవి,బుర్ర కిషన్,దుమాల మహేష్,ఐలేని పాపిరెడ్డి, డైరీ సభ్యులు పాల్గొన్నారు.

## కళాశాలలో నాణ్యమైన విద్య ప్రిన్సిపాల్

**చిన్న శంకరం పేట మే 4 (జనం సాక్షి) :** చిన్న శంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్య అందిస్తున్నామని ప్రిన్సిపల్ శశిధర్ పేర్కొన్నారు. ఈ అకాడమిక్‌లో 86% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జనరల్ విభాగంలో mpc, Bipc, Cec, Hec , గ్రూపులు Em/TM లలో ఒకేషనల్‌లోOA, cs,A&T లు ఉన్నాయని ఉచిత అడ్మిషన్లు ప్రారంభమై నట్లు తెలిపారు ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని తెలిపారు.

## స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**- మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**

**మెదక్, మే 4 (జనం సాక్షి):**
జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం ముత్తాయి కోట శివాల యంలో మాధవానంద సరస్వతి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శివాలయంలో వేద పండితులు నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో శివలింగానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శేరి తెలియజేశారు,అనంతరం వేద పండితులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# గురుఫీఠం యంత్రాలను స్పృశించిన పీఠాధిపతి



**శివ్వంపేట మే 4 జనంసాక్షి:**
అతి త్వరలో మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శాస్త్రోక్తంగా నిర్మితమైన శ్రీ గురు పీఠంలో ప్రాణప్రతిష్ఠ చేయబడే దివ్యమూర్తులు సాయిబాబా, దత్తాత్రేయ మహామంత్ర యంత్రాలను, కలశ యంత్రాలను ధ్వజస్తంభ, గణపతి, నంది, కుర్మావతార యంత్రాలను ప్రముఖ పీఠాధిపతి విశ్వంజీ విశ్వయోగి మహారాజ్ ఆదివారం స్వయంగా పసుపు, కుంకుమ, పుష్పాలు వేసి సృజించారు. వేద పండితులు ప్రభాకర్ శాస్త్రి కీ దత్తాత్రేయ మూల మంత్రంతో లక్ష జపాలు చేయడానికి. ఆ యంత్రాలను అందజే యడం జరిగినదని గురుపీఠం ట్రస్ట్ చైర్మన్ శివ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహీరాజ్ విశ్వమందిర పీఠాదిపతి గుంటూరు వారి కరకాములతో శ్రీ గురుపీఠంలో జూన్ 5 న నిర్వహించే దత్తాత్రేయ అవతారుల అద్భుత అద్వితీయ శాస్త్రోక్త దేవాలయాల్లో దివ్య మూర్తుల ప్రాణప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు, మారెళ్ళ మోహన్ రావు, అర్చకులు ఉన్నారు.

## రేణుక మత కళ్యాణ మహోత్సవంలో నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట మే 4(జనం సాక్షి)**
మండల పరిధి పెద్దాపూర్ గ్రామంలో శ్రీ రేణుకా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆదివారం నాడు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వచిన రేణుక మాత కళ్యాణ మహోత్సవంలో టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామంలో వివిధ కులాల పెద్దలందరూ కలిసి ఎటువంటి తారతమ్యం లేకుండా ఆదిపరాశక్తి రేణుకా మాత విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టేలా ఉందన్నారు. రేణుకా మాత ఆశీస్సులతో పెద్దాపూర్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని వేడుకోవడం జరిగిందన్నారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాదం వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, పెద్దాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగస్టులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

**మల్దకల్ మే 4(జనంసాక్షి)**
ఆగస్టులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. మల్దకల్ మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం పరిధి బిసి భవన్లో జిల్లా గౌరవ అధ్యక్షులు వడ్డే గోపాల్,జిల్లా అధ్యక్షులు చల్లా గోవింద రాజులు అధ్యక్షతన ఆదివారం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్, రాష్ట్ర వైస్ చైర్మన్ కుంచపు దేవరాజు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ద్యారంగుల బాలరాజు,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శాంతల గోపాల్, వనపర్తి జిల్లా అధ్యక్షులు పసుపుల రామస్వామి పాల్గొన్నారు. ఈసమావేశంలో వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం పై జిల్లాలో ఉన్న 13 మండలాల ముఖ్య నాయకులతో చర్చించి గద్వాల జిల్లా కేంద్రంలో విగ్రహా ఆవిష్కరణ తేదిని ఓబన్న వర్ధంతి రోజు ఆగస్టులో ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం వడ్డెర రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పెద్దదొడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వడ్డే నాగరాజుని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీలోకి జిల్లావైస్ చైర్మన్ గా సంపంగి నర్సింహ, జిల్లా



ఉపాధ్యక్షులుగాజె నరసింహులు, జిల్లా కోశాధికారిజాంతికొల్లు నర్సింహ,జిల్లా కార్యదర్శులు పరుషరామ్,జాంతికొల్లు రామకృష్ణ,జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమంజిల రామకృష్ణ, జిల్లా సలహా దారులు చిన్న అంజనేయులు,కార్మిక శాఖ అధ్యక్షులురవీందర్ బాబు,జిల్లా మీడియ ఇంచార్జి రామక్రిష్ణ జరిపెటి, గద్వాల నియోజక వర్గ అధ్యక్షులు ఎర్రమంజలి సత్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మక్కల రాములు, గద్వాల్ టౌన్ అధ్యక్షులు పరుశరాముడు, మల్దకల్ మండల అధ్యక్షులు నరేష్,వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు, గ్రామ కమిటీల మెంబర్స్ కులబంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నాగపురిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చేర్యాల మే 04 (జనంసాక్షి) :**
చేర్యాల మండలంలోని నాగపురి గ్రామ 2004-05వ సంవత్సరపు 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం గ్రామంలోని స్థానిక పాఠశాలలో ఘ నంగా నిర్వహించుకున్నారు.



20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలిసి ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ.. విద్య నేర్పిన గురువులకు, నీడనిచ్చిన పాఠశాలకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని పాఠశాల పూర్వ విద్యార్థిగా నాగపురి ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం చదువు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ప్రశాంతంగా ముగిసిన నీట్

**- జిల్లా కలెక్టర్ సంతోష్**



**గద్వాల నడిగడ్డ,మే 4 (జనం సాక్షి)**
నీట్ పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల,ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ బి.యం. సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ నీట్ పరీక్ష నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. జిల్లాలో మొత్తం 1,029 మందిలో 1,005 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు, 24 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 03 పరీక్ష కేంద్రాలలో నీట్ పరీక్ష శాంతియుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించబడిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేష్,ప్రిన్సిపాల్స్,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి 100 తులాల వెండి వితరణ

**- అందజేసిన శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి**

**గద్వాల్ రూరల్ మే4 జనంసాక్షి :** ధరూర్ మండలం చింతరేవుల గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి 100 తులాల వెండి వితరణ చేసి వేద మంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి. అనంతరం ఆలయ కమిటీ వారు దాతలను శాలువాతో స త్కరించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

